## ఉపాధ్యాయ సంఘాల నేతలకు విముక్తి



న్యాయవాది ప్రవంతికి ధన్యవాదములు తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

**ముషీరాబాద్, మే 8, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల నేతలపై పెట్టిన కేసులను న్యాయస్థానం కొట్టి వేయటంతో ఉపాధ్యాయ సంఘాల నేతలకు విముక్తి లభించిందని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఏ.వెంకట్‌లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2020, డిసెంబర్ 29న మహాదర్నా సందర్భంగా పోలీసులు అనుమతించిన సంఖ్య కంటే అధిక సంఖ్యలో ఉపాధ్యాయులను సమీకరించారని, కోవిడ్ ప్రోటోకాల్స్ అతిక్రమించారంటూ యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, టి.లింగారెడ్డి, జాక్టో ఛైర్మన్ జి.సదానందంగౌడ్‌లపై గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయిందని తెలిపారు. సిటీ కోర్టులో కేసు విచారణ ప్రారంభమై, 2024, ఏప్రిల్ 22న ముగిసిందని, ఆరోపణలను నిరూపించటంలో ప్రాసిక్యూషన్ విఫలమయినందున ఉపాధ్యాయ సంఘాల నేతలను నిర్దోషులుగా సికింద్రాబాద్ సిటి సివిల్‌కోర్టు ఈరోజు ప్రకటించిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన పోరాటానికి పెద్ద విజయం లభించిందని, గత పాలకుల కక్షసాధిం పు చర్యలకు చెంపపెట్టుగా ఈ తీర్పు నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రవంతికి వారు ధన్యవాదములు తెలియచేశారు.

## పేదల ఆరోగ్య భవిష్యత్‌కు పెన్నిధి సిఎం సహాయనిధి : కూన శ్రీశైలం గౌడ్



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్

**జీడిమెట్ల, మే 8, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భవిష్యత్‌కు పెన్నిధిగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వేగవంతం పూర్తి చేయాలి

**జలమండలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



జలమండలి అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**ముషీరాబాద్, మే 8, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం పూర్తి చేయాలని జలమండలి అధికారులను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఆయన జలమండలి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి పనులను గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్, మేనేజర్ రోహిత్, భావన, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి నల్లాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణరావు



నల్లా నీటి విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణరావు

**కెపిహెచ్బి కాలనీ, మే 8 ప్రభాతవార్త:** బాలనగర్ డివిజన్ ఇందిరానగర్‌లో మంచినీటి పైప్లైన్ ద్వారా కాలనీలో నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరుకి ఇబ్బంది లేకుండా నల్లా నీటి విడుదలను గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఒకప్పుడు ఇందిరానగర్ ప్రాంతం సరైన మంచి నీరు, డ్రైనేజ్, విద్యుత్ వ్యవస్థ లేక ఎంతో అల్లాడుతుండే వారమని కానీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో కాలనీ రూపురేఖలు మారిపోయాయని ఈ విధంగా అన్ని సౌకర్యాలు కల్పించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గిరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం..

**జీడిమెట్ల, మే 7, ప్రభాతవార్త :** వాష్‌రూంకి వెళ్లి వస్తానని చెప్పి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ నూరుద్దిన్ ఖాన్ గాజులరామారం భవాని నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు సంతానం. దేవేందర్ నగర్‌లో వారికి మొబైల్ షాప్ ఉంది. మే 6వ తేదీన ఉదయం 10గంటలకు మహమ్మద్ నూరుద్దిన్ ఖాన్ తన కొడుకు ఎండీ ఆమీనుద్దీన్ (14)తో కలిసి షాప్‌కు వచ్చారు. కొద్దిసేపటి తరువాత ఎండీ ఆమీనుద్దీన్ వాష్‌రూమ్‌కి వెళ్తున్నానని చెప్పి షాప్ నుండి బయటకు వెళ్లాడు. కానీ మళ్ళీ తిరిగిరాలేదు. తెలిసినవారిని, బంధువులను, స్నేహితులను అడిగినా, చుట్టుప్రక్కల వెతికినా ఆచూకి దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కేటాయింపు జరిగిన తొమ్మిదేళ్లకు హద్దులు

**-ట్రైబల్‌కు కేటాయింపు భూమి వద్ద ఆందోళన**
**-పోలీసు బందోబస్తు మధ్య హద్దుల ఏర్పాటు**
**-కోర్టు సెలవు రోజుల్లో హద్దుల ఏర్పాటు ఏమిటి : బాధితులు**



హద్దులను పరిశీలిస్తున్న రెవిన్యూ, ట్రైబల్ యంత్రాంగం



బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

**దుండిగల్, మే 8 ప్రభాతవార్త:** ప్రభుత్వం ట్రైబల్ వేల్పేర్‌కు కేటాయించిన స్థలం హద్దుల ఏర్పాటులో ఉద్రిక్తత నెలకొంది. స్థానికులు, గతంలో సదరు స్థలం రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన బాధితులు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆందోళన చేశారు. విషయాన్ని ముందే గమనించిన ఇరుశాఖల యంత్రాంగం పోలీసుల బందోబస్తు మధ్య హద్దులు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే... గండిమైసమ్మదుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 120/11లో మొత్తంగా మూడు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ స్థలం కలదు. ఇట్టి స్థలంలో ఎస్టి వర్కింగ్ మెన్స్ హాస్టల్ కోసం 2420గజాలు, ఎస్టి బాయ్స్ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌కు 2420గజాలు, గిరిజన భవన్ కోసం 3000గజాలు, ఎస్టి వర్కింగ్ విమెన్ హాస్టల్‌కు 2420గజాలు, ఎస్టి పోస్ట్‌మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ కోసం 2420గజాలు మొత్తంగా ట్రైబల్ వెల్ఫేర్‌కు 02.25ఎకరాల స్థలాన్ని 2016లో కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నాటి ప్రజాప్రతినిధులు భూమిపూజ సైతం చేశారు. అయితే భూమిపూజ సమయంలోనే సదరు స్థలంలోని బాధితులు అడ్డు చెప్పగా వారికి నచ్చజెప్పి కార్యక్రమం కానిచ్చేశారు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించారు. కాగా తొమ్మిది సంవత్సరాల తరువాత ట్రైబల్ వెల్ఫేర్ వారు వచ్చి హద్దులు ఏర్పాటుకు పూనుకోవడంతో బాధితులు, స్థానికులు ఆందోళనకు దిగారు. కోర్టు పరిధిలో ఉండగా, కోర్టు సెలవు రోజుల్లో ఏలా చేస్తారంటూ ప్రశ్నించారు. అయితే ట్రైబల్ శాఖ అధికారులు పోలీసుల సహాకారం తో హద్దులు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది

**న్యాయపోరాటం చేస్తాం: బాధితులు**

సర్వేనంబర్ 127,120/11లలోని స్థలంను 1984లో లేఅవుట్ చేశారు. 1985లో ప్లాట్ల విక్రయాలు ప్రారంభిచారు. అదే ఏడాది దాదాపు అన్ని ప్లాట్లను విక్రయించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కొనుగోలుదారుల పేరు మీద రిజిస్ట్రేషన్లు చేశారు. నాటి నుండి సదరు స్థలం కొనుగోలుదారుల ఆధీనంలోనే ఉంది. ఒక వ్యక్తి సదరు స్థలంలో నిర్మించిన ఇంటిని బ్యాంకులో వేలం పాట ద్వారా కొనుగోలు చేసి నివాసం ఉంటున్నారు. మిగతా ప్లాట్ల యజమానులు సైతం గదులు, కంటైనర్లు ఏర్పాటు చేసుకున్నారు. విద్యుత్ బిల్లు, ఆస్తిపన్ను చెల్లిస్తున్నారు. ట్రైబల్ వేల్ఫేర్ కేటాయించినట్లు తెలుసుకున్న ప్లాట్ల యజమానులు హైకోర్టును ఆశ్రయించి ఆర్డర్‌లు పొందారు. కొంతమంది జివో 58, జివో 59 లకు ధరఖాస్తు చేసుకొని 58పట్టాలను పొందినట్లు తెలుస్తుంది. కాగా జివో 59 ధరఖాస్తు చేసుకున్నవారు ప్రభుత్వ ఆదేశానుసారం డబ్బులు చెల్లించారు. తాము గతంలో రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేశామని, పలువురం జివో59 ప్రకారం డబ్బులు సైతం చెల్లించామని పేర్కొంటున్నారు. గత 30ఏళ్ళకు పైగా సదరు స్థలంలో ఉంటున్న తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ట్రైబల్‌కు కేటాయించడం ఏమిటి? జివో 59 ప్రకారం డబ్బులు ఎందుకు కట్టించుకున్నారు ? జివో 58 పట్టాలు ఎందుకు ఇచ్చారు ? కొందరూ అధికారులు చేసిన తప్పిదానికి మేము ఎందుకు బలికావాలి ? కోర్టు పరిధిలో ఉండగా, కోర్టుకు సెలవు రోజుల్లో వచ్చి హద్దులు ఏర్పాటు చేయడం ఏమిటి ? అంటూ బాధితులు మండిపడ్డారు. న్యాయస్థానంపై తమకు నమ్మకం ఉందని, న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## తెలుగు పరిరక్షణే సారస్వత పరిషత్తు ప్రథమ కర్తవ్యం

**నాంపల్లి, మే 8 ప్రభాతవార్త :**

విద్యారంగంలో నానాటికీ మాతృభాష పట్ల నిరాదరణ, ఆంగ్లాధిపత్యం పెరిగిపోతున్న నేపథ్యంలో 82ఏళ్లక్రితం మాతృభాష తెలుగు పరిరక్షణే ప్రథమ కర్తవ్యంగా సారస్వత పరిషత్తు ఆవిర్భవించిన సారస్వత పరిషత్తు గురువారం అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సందర్భంగా మాతృభాష తెలుగు పరిరక్షణకై పలుచర్యలు చేపట్టాలని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇంటర్మీడియట:లొ సంస్కృతాన్ని ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను విరమించుకోవడమే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో తెలుగును తప్పనిసరి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పదవ తరగతి వరకు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగును తప్పకుండా అధ్యయనాంశంగా జీఓ 15 ప్రకారం ఖచ్చితంగా అమలు చేస్తున్నట్లే ఇంటర్మీడియట్‌లో కూడా తెలుగును తప్పనిసరి చేయాలని కోరింది. రాష్ట్రంలో లోగడ తెలుగుభాషా సాహిత్యాల బోధనకు విశిష్ట కేంద్రాలుగా పనిచేసిన ప్రాచ్యకళాశాలలను గత ప్రభుత్వ హయాంలో కొందరు అధికారుల అవగాహనలేమి వల్ల రద్దుచేశారని, వాటిన వెంటనే పునఃప్రారంభించాలని పరిషత్తు కార్యవర్గం కోరింది. నేటి పరిస్థితుల్లో మాతృభాష గొప్పదనాన్ని యువతకు తెలియజెప్పడానికి ఈ చర్య ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అనేక దశాబ్దాలుగా రాష్ట్రంలో వేలాదిగా తెలుగు ఉపాధ్యాయులను తీర్చిదిద్దిన పండిత శిక్షణ కళాశాలలు గత ప్రభుత్వంలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో రద్దయ్యాయని, వాటిని తిరిగి ప్రారంభించాలని పరిషత్తు కార్యవర్గం కోరింది. పిడిసి, విశారద, బిఎఎల్ వంటి కోర్సుల ద్వారా కొన్నేళ్లపాటు తెలుగుభాషా సాహిత్యాలను అధ్యయనంచేసి ఆ తర్వాత పండిత శిక్షణ పూర్తిచేసినవారు ఉపాధ్యాయులైతే భాషకు ఎనలేని మేలవుతుందని అభిప్రాయపడింది. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సమన్వయకర్తగా వ్యవహరించగా ఈ సమావేశంలో డా. ముదిగంటి సుజాతారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం.నరహరి, డా. డి.చంద్రశేఖంరెడ్డి, ఎం.రామారావు, డా. వసుంధర, ఎటివి కృష్ణమాచార్య, వెంకటయ్య. డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, రింగు రామమూర్తి, డా. సిల్మానాయక్‌లు పాల్గొన్నారు.

## భారతదేశానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలి





సాయుధ దళాలకు సంఘీభావంగా ప్రదర్శన నిర్వహిస్తున్న ఆప్

**సైఫాబాద్, మే 8 ప్రభాతవార్త:** పాకిస్తాన్ భూభాగంలో బహుళ ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసిన భారత త్రివిధ దళాల ధైర్యానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ వందనాలు తెలియజేశారు. దళాల ధైర్యం ప్రతి భారతీయ పౌరుడి విశ్వాసం ఆపరేషన్ 'సింధూర్' విజయమని ఆయన చెప్పారు. గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారత సాయుధ దళాలకు సంఘీభావ ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రదర్శనలో పాల్గొన్న కార్యకర్తలు జాతీయ జెండాలను చేబూని భారతమాతాకి జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పాకిస్తాన్‌లో పనిచేస్తున్న ఉగ్రవాద కర్మాగాలను అంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఆప్ పూర్తిగా మద్దతు తెలుపుతున్నదని చెప్పారు. దేశంలో ఉగ్రవాదుల దాడులను అమలు చేయడంలో పాలొన్న జైష్-ఎ-తోయిబా అగ్రనాయకులను నిర్మూలించే ఉద్దేశంతో అపరేషన్ సింధూర్ పేరుతో భారత దళాలు లక్ష్యాలను చేరుకోవడం గోప్ప విశేషమన్నారు.అత్యంత ముఖ్యమైన జాతీయ భద్రతపై ఏలాంటి రాజీ పడవద్దని కేంద్ర ప్రభుత్వంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింధూర్‌ను ప్రారంభించడం వల్ల పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని, ఉగ్రవాద స్థావరాలను, ఉగ్రవాదులను అంతం చేయడానికి అన్ని దేశాలు భారతదేశంలో చేతులు కలిసి ప్రపంచంలో శాంతియుత వాతావరణం సృష్టించడానికి బలంగా కృషి చేయాలని సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలక్ష ఆప్ నాయకులు జావీద్ షరీఫ్, డాక్టర్ లక్ష్యానాయుడు, సుధారాణి, అజీజ్ బేగ్ పాల్గొన్నారు

## పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బిసి సంఘాల నేతలు

**-బిసి రిజర్వేషన్ల బిల్లుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు**



పొన్నంను సన్మానిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలగొని బాలరాజుగౌడ్, ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, మే 8,ప్రభాతవార్త:** బిసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి అన్ని పార్టీల సంపూర్ణ మద్దతుతో కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకరు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టే విజయకుమార్ గౌడ్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈమేరకు గురువారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శాలువా కప్పి, బోకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం పార్లమెంట్లో తన ప్రాణాలను సైతం అడ్డుపెట్టి రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. జన గణనతోపాటు కులగణన చేసేలా చొరవ చూపిన ఘనత మంత్రి పొన్నం ప్రభాకర్‌కే దక్కుతుంది అన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రజలకు సేవ చేస్తూ ప్రజా నాయకుడిగా మంచి గుర్తింపు పొందరని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ నాయకులు గణేషాచారి, దుర్గయ్యగౌడ్, సింగం నగేష్ గౌడ్, విక్రమ్‌గౌడ్, శేఖర్ సగర, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల వెంకటేష్, మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి..

**పేట్ బషీరాబాద్, మే 7, ప్రభాతవార్త**

మైసమ్మగూడ చెర్మాస్ రోడ్‌లో ఒక గుర్తు తెలియని ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో రోడ్ పక్కన పడి ఉన్నాడు. స్థానికులు గమనించి డయల్ 100కు కాల్ చేయగా పోలీసులు వచ్చి చూడగా సుమారు 50 నుండి 60 సంవత్సరాల వయసు గల వ్యక్తి, ఎరుపు, నలుపు గీతల షర్ట్, యాష్ కలర్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. అతన్ని వెంటనే 108 అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందు తూ మే 5వ తేదీన మృతి చెందినట్లు హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ఇంతవరకు అతని ఆచూకి తెలియరాలేదు. దీనిపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్ పార్కింగ్ కొరకు గొడవ..

**కొంపల్లి, మే 8, ప్రభాతవార్త**

బైక్ పార్కింగ్ కోసం జరిగిన గొడవలో ఓ వ్యక్తిపై కొంతమంది దాడి చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1లో నివాసముంటున్న సంతోష్ లాడీ డ్రైవర్గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. తన సడ్డకుడు అయిన అబ్రహం కూడా అదే కాలనీలో తన కుటుంబంతో నివాసముంటు సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగ సంతోష్ ఉంటున్న బ్లాక్లోనే బీహార్కు చెందిన ధీరజ్ కుమార్ గత 2 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ధీరజ్ కుమార్ చుట్టాలు కూడా అదే కాలనీలో వేరే బ్లాక్‌లో నివాసం ఉంటున్నారు. ధీరజ్ కుమార్ ఇంటికి వచ్చిన చుట్టాలు వారి యొక్క బైక్ను సంతోష్ పార్క్ చేసే స్థానంలో పార్క్ చేస్తుంటే సంతోష్ వారిని పక్కకి పెట్టమని చెప్పే వాడు. ధీరజ్ కుమార్ బయటకి వచ్చి పాతవి మనసులో పెట్టుకొని మా బంధువు బైక్ ను ఎందుకు పార్క్ చేయవద్దని అన్నావునిసంతోష్‌ను ఇష్టం వచ్చినట్లు కొట్టి, అదే కాలనీ ఉంటున్న తమ్ముడు సంతోష్ సింగ్, రామతన్ సింగ్, అక్క కొడుకులైన రోహన్కుమార్ సింగ్, రోహిత్ కుమార్ సింగ్లను పిలిచి అందరూ కలిసి సంతోష్ను కట్టెలతో కొట్టారు. ఇంతలో రోవాన్ కుమార్ సింగ్ ఒక రాడ్ తీసుకొని సంతోష్ని కొట్టగా అతని ఎడమ చెయి విరిగింది. ఈ మేరకు సంతోష్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు ధీరజ్ కుమార్, రోహన్ కుమార్ సింగ్, రామ్ రతన్ సింగ్, సంతోష్ సింగ్, రోహిత్ సింగ్లను అరెస్టు చేసి కోర్ట పంపంగా కోర్టు నిందితులను రిమాండ్కు తరలించినట్లు బాచుపల్లి సిఐ తెలిపారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌ను చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నగేష్ కలిసినప్పటి చిత్రం

**చార్మినార్,మే 8 ప్రభాతవార్త :**

జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆర్.వి.కర్ణన్‌ను గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ బోయ నగేష్‌తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు.బోయ నగేష్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** మిస్ వరల్డ్ పోటీలకు సైబరాబాద్ పోలీసులు భారీస్థాయిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ నెల 10నుంచి జరగనున్న పోటీలకు వివిధ దేశాల డెలిగేట్స్, మిస్‌క్వీన్స్,బిజినెస్ మ్యాగ్నట్స్ లాంటి ప్రముఖులు విచ్చేయనుండడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ డెలిగేట్స్, ప్రపంచసుందరీలు నగరానికి చేరుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వేదికగా మూడోసారి ఏర్పాటు చేయనుండడంతో నాలుగంచేలా భద్రతతో సమీక్షిస్తున్నట్లు వివరించారు. వారు బస చేస్తే స్టార్ హోటళ్ల చుట్టు బందోబస్తు కల్పించామని, రెడ్‌జోన్, గ్రీన్ జోన్‌గా ప్రకటించినట్లు పేర్కొన్నారు. అనుమతి లేనివారికి ప్రవేశం లేదని, డెలిగేట్‌లు నగరంలోని ప్రముఖ పర్యాటకప్రాంతాలు, ఉద్యానాలు, దేవాలయాలు తదితర వాటిని సందర్శించనున్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వారు పర్యటనలు ఉంటాయని వెల్లడించారు.

## మహిళను హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**చార్మినార్,మే 8 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ కేశవగిరిలో ఓ మహిళా దారుణ హత్యకు గురైన సంఘటన చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది.మహిళను అతి దారుణంగా కత్తితో గొంతు కోసి మంటల్లో తగుల బెట్టారు. చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గోపీ కథనం ప్రకారం..నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కెతావత్ బుజ్జి (40)కి వివాహం జరిగిన ఐదు సంవత్సరాలకే భర్త మృతి చెందాడు.బతుకు దెరువు కోసం కొన్ని సంవత్సరాలక్రిత బుజ్జి పాతబస్తీ చాంద్రాయణగుట్టకు వచ్చింది.కెతావత్ బుజ్జి తన కొడుకుతో కలిసి పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని కేశవగిరిలో నివాసం ఉంటున్నది.కూలి పని చేసుకుంటూ జీవనాన్ని గడుపుతున్నది.కాగా సొంత గ్రామంలో పండుగ ఉండటంతో బుజ్జి కుమారుడు కొద్ది రోజుల క్రితం ఊరికి వెళ్లాడు.బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కెతావత్ బుజ్జి నివాసం ఇంట్లోకి ప్రవేశించి కత్తితో ఆమె గొంతును కోయటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందింది. చనిపోయిన అనంతరం బుజ్జి మృత దేహాన్ని కాల్చటంతో మంటలు వచ్చాయి.వాసన రావటంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బుచ్చి మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మా నియా మార్చురికి తరలించారు.పోస్టు మార్టం నిర్వ హించిన అనంతరం ఆమె మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ కేసును చాంద్రాయణగుట్ట పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇరవైరెండు కేసుల..చైన్‌స్నాచర్లు అరెస్ట్

**హైదరాబాద్, మే8, ప్రభాతవార్త:** చైన్‌స్నాచింగ్‌లో వారిద్దరు ప్రభుద్దుడు. సమయాన్ని చూసి లాగేస్తారు. ఇలా నగరంలో ఆయా పోలీస్ స్టేషన్‌లో 22 కేసులు నమోదయ్యాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో రెండు కేసులు కావడంతో నిందితులపై నిఘా పెట్టారు. గురువారం జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హాబీబ్ నగర్‌కు చెందిన నసీర్ (24), ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ (30) అలియాస్ అర్బాజ్, సర్వార్‌ఖాన్‌లు ఫర్నిచర్ దుకాణంలో పని చేస్తున్నాడు. చాలీచాలని సంపాదనతో అడ్డదారిలో దొంగతనాలు చేయాలని భావించాడు. ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ అదను చూస్తారు. వారిద్దరు బైక్‌పై వేగంగా వచ్చి బంగారం చైన్‌లను తెంపుకొని క్షణాల్లో మాయమవుతారు. ఎన్నో చైన్‌స్నాచింగ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. సీసీఫుటేజీల ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

## అపార్ట్‌మెంట్‌లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం...

**బేగంపేట మే 8,ప్రభాతవార్త**

బేగంపేట కొచ్చర్ అపార్ట్‌మెంట్‌లో గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక ఇంటిపై బేగంపేట పోలీసులు దాడిచేసారు.బేగంపేట ఇన్స్‌పెక్టర్ పెక్టర్ బి.ప్రసాదరావు ఆదేశాలమేరకు డిఐ శ్రీనివాస్ పోలీసు సిబ్బంది అకశ్మికంగా దాడి చేసారు.పోలీసులు రాక విషయం తెల్సుకున్న కేంద్రం నిర్వహకులు బాలాజీ,అవినాష్, రాజు, శ్రావణీలు పరారయ్యారు.కేంద్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు యువతులను హోమ్‌కు తరలించారు.మరో వ్యక్తి కూడా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకుని పరారీలో ఉన్న నిర్వహకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## ఐ ఫోన్లు చోరీ చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**బేగంపేట మే 8,ప్రభాతవార్త**

ఉద్యోగం కోసం వచ్చిన మొదటి రోజే రెండు విలువైన ఐ ఫోన్లను దొంగిలించిన వ్యక్తిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసారు. డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ జి.శ్రీనివాస్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బేగంపేట లోని ఎఫ్‌డీఆర్ ఆర్ డి టవర్స్‌లో ఉన్న జెప్టో కార్యాలయానికి స్టోర్ ప్యాకర్ గా పనిచేసేందుకు బాలానగర్‌లోని జింకలవాడకు చెందిన గౌతమ్ అంకిత్ పాత్ర (24) ఈ నెల 3వతేదీన వచ్చాడు.ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత స్టోర్‌లో పనిచేసేందుకు అంగీకరించాడు.స్టోర్ ను ఒక సారి చూసి వస్తానని చెప్పి స్టోర్ లోని రెండు విలువైన ఆపిల్ ఫోన్లను తీసుకుని దాచుకున్నాడు.అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు.తిరిగి కార్యాలయానికి రాకపోవడంతో స్టోర్ ఆడిట్ చేసిన నిర్వహకులు రెండు ఆపిల్ ఫోన్లు పోయినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు పరిశీలించగా గౌతమ్ అంకిత్ పాత్ర సెల్‌ఫోన్‌లు చోరీ చేస్తున్నట్లు గుర్తించారు.ఈ మేరకు స్టోర్ ఉద్యోగి తిలక్‌కుమార్ బుధవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.రెండు సెల్‌ఫోన్ల విలువ సుమారు 1.40 లక్షలు ఉంటుందని డీఐ శ్రీనివాస్ తెలియజేసారు.

## సైబర్ నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్, మే8,ప్రభాతవార్తః**

ఇండియన్ పోస్టుమ్యాన్ అని పార్సల్‌లో డ్రగ్స్, పోలీస్ యునిఫామ్స్ అంటూ ఫోన్ చేసి బాధితుడిని పలుమార్లు బెదిరించి డబ్బులు వసూలూ చేసిన సైబర్ నిందితుడిని సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన రామ్‌ప్రసాద్ (33) సైబర్‌మోసాల్లో ఆరితేరినవాడు. నగరంలో నాలుగు కేసులు ఉండగా దేశంలో ఇతనిపై మరో ఇరవైరెండు సైబర్‌క్రైం కేసులు నమోదయ్యాయి. అయితే నగరానికి చెందిన ఓ యువడాక్టర్‌కు ఫోన్ చేసి పోస్టుమ్యాన్‌గా పరిచయం చేసుకున్నాడు. పార్సల్ వచ్చిందని, అందులో డెబిట్ కార్డులు, పోలీస్ యూనిఫామ్స్, ఐడీకార్డు, ఇంజక్షన్లు ఉన్నాయని, వీటిని పోలీసులకు అందజేస్తామని బెదిరించాడు. దీంతో కాన్ఫరెన్స్‌లో నకిలీ పోలీసులతో మాట్లాడి నమ్మించాడు. దీంతో భయపడిన సదరు డాక్టర్ రూ.26లక్షల95వేల255లు ఇస్తే ఎవరికి చెప్పను సైబర్ మోసగాళ్లు ఆఫర్ చేయడంతో ఒప్పుకున్నాడు. దీంతో ఆర్టీజీఎస్‌తో నగదు బదిలీ చేసుకున్నాడు. అనంతరం పలు దఫాలుగా బాధితుడు నుంచి వసూలూ చేశాడు. దీంతో మోసపోయానని భావించి సీసీఎస్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా గతంలోని కేసుల చిట్టా వెలుగుచూసింది. వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## 11న నారాయణంచే 377వ అష్టావధానం

**-విశ్రాంత తెలుగు పండితులు భువనగిరి పురుషోత్తం**

**ముషీరాబాద్, మే 8, ప్రభాతవార్త:** ఈనెల 11వ తేదీ అవధాన కళాతపస్వి, అవధాన కౌముది, శతావధాని శ్రీమాన్ నారాయణం బాల సుబ్రహ్మణ్యంచే 377వ అష్టావధానం నిర్వహించనున్నట్లు విశ్రాంత తెలుగు పండుతులు భువనగిరి పురుషోత్తం తెలియచేశారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మియాపూర్‌లోని బొల్లారం రోడ్డులో ఉన్న శిల్పాస్ ఆర్ వి ధర్మిష్ట క్లబ్‌హౌస్ నందు ఈనెల 11, ఆదివారం సాయంత్రం 4.30 నిమిషాల నుండి అష్టావధాన కార్యక్ర మం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త పనకంటి నర హరిరావు అధ్యక్షులుగా, చిత్రకవి చింతా రామకృష్ణారావు సంచాలకత్వంలో జరిగే ఈ అవధాన కార్యక్రమంకు తెలంగాణ గురుకుల విద్యాల యాల సంస్థ ఉపకార్యదర్శి చివుకుల శ్రీనివాస ప్రసాద్ ముఖ్యఅ తిథిగా హాజరవుతారని, గౌరవ అతిధులుగా సంస్కృత ఆంధ్ర భాషా పండి తులు, విశ్రాంత ప్రాచార్యులు పురాణం రాజేశ్వరశర్మ, దుర్భా కౌండిన్య సాయి, పద్యకవి నూతలపాటి వెంకటరత్నశర్మ పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అవధానంలో ప్రాశ్నికులుగా కవి పండితు లు డివిజిఎ సోమయాజులు, ఏ.ఎస్.ఎన్.రెడ్డి, మాచవోలు శ్రీధర్‌రా వు, క్రొవ్విడి వెంకటరాజారావు, వి.వి.సత్యప్రసాద్, క్రోసూరి శ్రీనివాస రావు, ముద్దు రాజయ్య, ధనికొండ రవిప్రసాద్ పాల్గొంటారని వివరించారు. సాహితీ అభిమానులు అందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయవలసినది కోరారు.

### కష్టపడి పార్టీలో పనిచేసే వారికే గుర్తింపు : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,మే 8 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వారికే ప్రాధాన్యత ఇస్తూ పదవులు కట్ట బెడుతున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. 2వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు వార్డు అధ్యక్ష పదవి కోసం గురువారం తుకారాంగేట్‌లోని ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసంలో శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 2వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు శ్యామ్ సనత్ రాజు, నరేశ్, నయింహుద్దీన్‌లు వేర్వేర్ గా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం సంవత్సరాల తరబడి జెండాలు మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రా ధాన్యత ఇస్తామన్నారు. వ్యక్తిగత విబేదాలు పక్కన పెట్టిన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో 2వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు శ్యామ్ సన్ రాజు, నరేశ్, నయీం పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి : బానుక నర్మధ

**కంటోన్మెంట్,మే 8 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. గురువారం 2వ వార్డులోని పైగా కాలనీ, అవంతి కాలనీ ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ నాలాలను, పాడైన బోర్‌వెల్స్‌ను ఆమె పర్యవేక్షించారు. అదే విధంగా రేషన్ షాపుల్లో నిరుపేదల కు అందజేస్తున్న సన్న బియ్యం నాణ్యతను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బానుక నర్మధ మాట్లాడుతూ బాలంరాయి పంప్‌హౌజ్ నుంచి పైగా కాలనీ వరకు ఉన్న పైప్‌లైన్ ద్వారా సరఫరా అవుతున్న మంచినీటి సౌకర్యాన్ని మెరుగుపర్చాలని ఆమె దృష్టికి తెచ్చారు. రూ.18 లక్షల వ్యయంతో బోర్డు నిధులతో 2 మంచినీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేసని మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిజెపి అధ్యక్షుడు మందుల శ్రావన్, మాజీ అధ్యక్షుడు మాదారపు అశోక్, నాయకులు, శ్రీశైలం, చిట్టిబాబు, రాజశేఖర్, ముఖేశ్, మహేశ్, అనీల్, పరశరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఉండాలి : సిఐ శ్రీకాంత్ రెడ్డి

**అడ్డగుట్ట,మే 8 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల అదుపుకు ప్రజల సహకారం ఎల్లప్పుడు ఉండాలని తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నూతన సిఐగా బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా గురువారం అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, అరుంధతి సేవా సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సిఐ శ్రీకాంత్ రెడ్డి, డిఐ శ్రీనివాస్‌లను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట మాజీ కార్పొరేటర్ విజయ కుమారి, ఎమ్మార్పీఎస్ నాయకులు గౌతమ్, మల్లేశ్, శివశంకర్, నాగ భూషణం, పొన్నాల రాజు, బండ నర్సింగ్ తదితరు లు కలిసి నూతన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

### నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే లక్ష్యం

అత్తాపూర్ మే 8,ప్రభాతవార్త : నోటి పరిశుభ్రత, ఆహార ఎంపికలు, పొగాకు దుర్వినియోగం, కొన్ని మందులు లేదా అంతర్లీన ఆరోగ్య పరిస్థితుల నుండి వస్తుంది.నిరంతర హాలిటోసిస్ చిగుళ్ల వ్యాధి లేదా నోరు పొడిబారడం వంటి అంతర్లీన సమస్యకు సంకేతం కావచ్చుని అందుకు కోసం వంగంలోని సహజ సమ్మేళనాలు కూడిన డాబర్ రెడ్ పేస్ట్ దీర్ఘకాలిక తాజాదనాన్ని అందించడానికి ఈ సహజ పదార్థాల శక్తిని ఉపయోగిస్తుంది. నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో దాని ప్రభావాన్ని నిర్ధారిస్తుందని డాక్టర్ వెల్లడించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాలు



సిందూర్ విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, విద్యార్థులు

**మేడ్చల్, మే8. ప్రభాతవార్త** ః భారత్ సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాలను మేడ్చల్ మండలంలోని మైసమ్మగూడలో గల మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కళాశాల చైర్మన్ మల్లారెడ్డివిద్యార్థులతోకలిసి జాతీయజెండాలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయోత్సాంతో విద్యార్థుల్లో కొత్త ఉత్సహం, ప్రేరణ నింపడమే కాకుండా భవిష్యత్‌లో మరిని విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ మాధవీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి చైతన్యం పెంపొందించాలి



ఏడీఏ రాజారత్నంను సన్మానిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు, డీలర్లు

**జిల్లేడు చౌదరిగూడ, మే8, ప్రభాతవార్త:** 8 సిహెచ్ గూడ :2 నూతన కమిటీసభ్యులతోమండలనాయకులుకులాలలో చైతన్యాన్ని పెంపొందించాలని మండల నాయకులు సేన మండల అధ్యక్షులు ప్యాట్ జయశ్రీకాంత అన్నారు. గురువారం మండలంలోని వనంపల్లి గుర్రంపల్లి గ్రామాలలో బిసిసేనగ్రామస్థాయి సమావేశం నిర్వ హించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిసిసేనరంగారెడ్డిజిల్లాఉపాధ్యక్షులు పసుపుల పశాంత్ముదిరాజ్సభనుఉద్దేశిస్తూ మాట్లాడారు. బిసిలకుం-ాజకీయంగా, ఆర్థికంగా,సమాజంలోస్థానంలభించేంత వరకుమా ఉద్య మించాలన్నారు. బిసివర్గాలుఎన్నోసంవత్సరాలుగా అన్యాయాలకు గురవుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ప్రాధాన్యత బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో బలమైన కమిటీలు ఉండటం వల్లే ఉద్యమం వేగంగా ముందుకు సాగుతుందని, ప్రతిబిసి కుటుంబాన్ని చేరే ఉద్యమంగానే ఇది మారాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. బిసిసేన మండల కార్యదర్శి లావణ్య, మమత, లావణ్య ,నవనీతఅనిత,రమాదేవి,అనసుజ,లక్ష్మమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

## బదిలీ అయిన రాజారత్నంకు ఘన సన్మానం



**షాద్‌నగర్, ప్రభాతవార్త,మే 8** : షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు, వ్యవసాయశాఖ ఏడీఏ రాజారత్నం ఎనలేని సేవలందించారని వ్యవసాయశాఖ అధికారులు కొనియాడారు. నారాయణపేట జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఆత్మ)లో డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్‌గా పదోన్నతిపై వెళ్తున్న రాజారత్నంను వ్యవసాయ అధికారులతో పాటు డీలర్లు ఘనంగా సన్మానించారు. వ్యవసాయ శాఖ ఏడీఏగా ఆయన రైతులకు అందించిన సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్నిపదోన్నతులుపొందాలని ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహ్మారావు, మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారివెంకటేష్,వివిధమండలాల వ్యవసాయ అధికారులు నిశాంత్‌కుమార్, రాజేందర్ రెడ్డి, గోపాల్, సురేష్ రెడ్డి, శోభా, వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులతో పాటు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె. నవీన్ కుమార్ రెడ్డి.**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమం శాఖ, హైదరాబాద్ వారు యూపీఎస్, సీ సివిల్ సర్వీసెస్ 2025,26 ఉచిత శిక్షణకు ఆన్‌లైన్‌దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.నవీన్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ... అర్హతగల అభ్యర్థులు 01.05. 2025 నుండి 24.05.2025వరకు ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తండ్రి యొక్క వార్షిక ఆదాయం రూ.5,00,000లోపు ఉన్నవారు అర్హులు, ఎంపిక విధానంలో రిజర్వేషన్ నియమం అమలవుతుందని స్క్రీనింగ్ టెస్ట్ 05.06.2025 నాడు నిర్వహించడం జరుగుతుందన్నారు. మిగితా వివరాల కోసం ఫోన్ నెం: 040 23236112నకు ఉదయం 10:30 నుండి 5 గంటల వరకు సంప్రదించాలన్నారు.

## బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం



**శంకర్‌పల్లి, మే8, ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి సింగాపూర్ వార్డులో గురువారం బిపిఆర్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి క్రికెట్ కోచ్ రంజి ప్లేయర్స్ మల్లికార్జున్ ను అభినందించారు. మాజీ ఎంపీపీ వారితో క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. కార్యక్రమంలో బొడ్డు పాపిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసోల్ల శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత..

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

**జిల్లేడుచౌదరిగూడ, మే8, ప్రభాతవార్త:** భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లేడుచౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన జైబాపు,జైభీమ్,జైసంవిధాన్ యాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ శక్తులు రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రతి పౌరుడు ఉన్నత స్థానానికి ఎదిగేందుకు అవకాశాలు కల్పించబడ్డాయి అని తెలిపారు. అందరికీ రాజ్యాంగ పరిరక్షణ నినాదం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటి చెప్పడానికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, కొంకళ్ళ చెన్నయ్య, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కొమ్ము కృష్ణ, అందె మోహన్, ముబారక్ అలీ ఖాన్ , సీతారాం, తుపాకుల శేఖర్, మాజీ సర్పంచులు నర్సప్పగూడ కృష్ణ,నర్సింహులు, స్థానిక నాయకులు నీలయ్య, శివ కుమార్, జంగయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యక్షగానానికి అపూర్వ స్పందన

**రెండు రోజులుగా అక్నాపూర్‌లో ప్రదర్శన**



**నవాబుపేట,మే 8,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామం కళామతల్లికి పుట్టినిల్లుగా మారింది. గ్రామంలో కళాకారులను కన్న ఆ గ్రామం వివిధ కళాకారులతో పునీతమవుతున్నది. ఈ నేపథ్యంలోనే కనుమరుగైనా జానపద కళాప్రదర్శనలను గత రెండురోజులుగా గ్రామంలో యక్షగాన ప్రదర్శన వీరభద్ర విజయం యక్షగాన ప్రదర్శనను నిర్వహించారు. సందర్భంగా విశేష స్పందన లభించింది. 25 సంవత్సరాల క్రితం స్వర్గీయ తలారి చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రదర్శించబడిన ఈ పర్వాన్ని ఆయన తనయుడు ఉపాధ్యాయుడు ఆశీర్వాదంనేతృత్వంలో మరోసారి ప్రదర్శనను నిర్వహించారు. దీంతో అపూర్వ స్పందన లభించింది. గ్రామస్థులతో పాటు కళాభిమానులు ఈ ప్రదర్శనను తిలకించి పులకించారు. నాటి కళావైభావాన్ని కళ్ళముందుంచినకళాకారులనువారు అభినందించారు. యక్షగానంలో పూర్తిగా అక్షరాస్యులే కాకుంగా ఆయా కళల్లో ఆరితేరిన వారు ఆయా పాత్రలను పోషించడంతో విశేష స్పందన లభించింది. వెండితెరను తలపించే విధంగా ప్రదర్శనప్రేక్షకులను మంత్రగ్దుల్ని చేసిందనడంలో అతిశయోక్తిలేదు. నెల రోజుల పాటు యక్షగానాన్ని సాధన చేసి ప్రదర్శించిన కళాకారుల శ్రమకు తగిన విధంగా ఆదరణ లబించింది. దీంతో కళాకారులు సంతృప్తిని వ్యకం చేశారు. గజాసురుడు ఇంద్రునిపై దండెత్తి ఓడించి స్వర్గాధిపత్యం వహించిన అనంతరం ఇంద్రుడు గత్యంతరం లేక బ్రహ్మవిష్ణువు సంద్రించే విధానాన్ని, వారు గజాసురుడిని సంహరించే సన్నివేశాన్ని కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల చేత ఔరా అనిపించుకున్నారు. నగరాల్లో నాగరికులనే మెప్పించిన ఘనులు గ్రామీణ ప్రజలను మంత్రముగ్దుల్ని చేశారు. ఇంతలా ఆదరిస్తున్న కళాభిమానులకు సదాసేవలో తరిస్తామని వారు అన్నారు.

## నేడు కెపిఆర్‌ఐటిలో వార్షికోత్సవం

**ఘట్‌కేసర్, మే 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవం( ఆరోహణ్) నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ బి.సుధీర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఆరోహణ్‌లో భాగంగా గురువారం సాయంత్రం టెక్ ఫెస్ట్, రెవక్స్ ఆటోఎక్స్‌పో, వర్ణం బాండ్ కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వార్షికోత్సవంలో భాగంగా ముఖ్యఅతిథులతోపాటప్రముఖగాయని గీతామధురి, అనుదీప్‌దేవ్‌లు విచ్చేసి తమ పాటలతో విద్యార్థులను అలరించనున్నారని తెలిపారు.

## 17వరకు ధరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 8, ప్రభాతవార్త**తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (లాలిమ్) నుంచి లైసన్స్ సర్వేయర్లకు శిక్షణకుఅర్హత కల్గిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్నిమీసవాకేంద్రాలలోలైసన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తులు చేయవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాల్లో మొత్తం 50పనిదినాలుశిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్‌లో గణితశాస్త్రంలో కనీసం 60శాతంమార్కులు ఉండాలన్నారు. ఐటిఐ డ్రాఫ్ట్‌మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బిటెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత ఉండాలన్నారు. దరఖాస్తు ఫారంలు మీసేవా కేంద్రాల్లో వంద రూపాయలు చెల్లించి 2025 మే 5నుంచి 17వ తేదీ వరకు పొందవచ్చన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**మేడ్చల్, మే 8. ప్రభాతవార్త** ః ఆర్టీసీ ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించేందుకుగాను నేడుడయల్‌యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ బస్ డిపో మేనేజర్ సుధాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికుల సమస్యల సత్వర పరిష్కరించే ందుకు నేడు మద్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని 9959226152 నంబరుకు ఫోన్ చేసి సమస్యలతో పాటు ఇతరత్రా తగు సూచనలను అందించాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**



వధూవరులతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే8 :** షాద్‌నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అంతిరెడ్డిగూడ కాంగ్రెస్ నాయకుడు మల్లేష్ గౌడ్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ, నర్సింలు, రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## భారత సైన్యానికి సెల్యూట్..!

**నందిగామ మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ అభినందన**

**నందిగామ 8ప్రభాతవార్త** :పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌పేరుతోభారతబలగాలు నిర్వహించిన మెరుపుదాడి అభినంద నీయమనిన జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షుడు, నందిగామమాజీ సర్పంచ్, తాజామాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ కీర్తించారు. పాకిస్తాన్ లోని మూడు ఉగ్రవాద సంస్థలలో 9 శిబిరాల్లో దాక్కున్న ఉగ్రవాదులను పెద్ద సంఖ్యలో హతమార్చిన భారత సైన్యానికి ఆయన సెల్యూట్ చేసి హర్షం వ్యక్తం చేశారు.సింధూర్‌ను ఆయన సంపూర్ణంగా అభినందించారు.

## కురుమ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

**ఘట్‌కేసర్, మే 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బైపాస్ రహదారి సమీపంలో జరిగిన కురుమ సంఘం సమావేశంలో సభ్యులు హాజరై కమిటీపై చర్చించి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ కురుమ సంఘ ం అధ్యక్షులుగా దయ్యాల లింగయ్య, ఉపాధ్యక్షులుగా దయ్యాల వెంకటేశ్, బూట్కూరి మహేందర్, ప్రధానకార్యదర్శిగా మిర్యాల సతీష్, సహాయ కార్యదర్శులుగా బైర కరుణాకర్, చీర పరుశురాం, బీర్ల మల్లేశ్, దయ్యాల రమేశ్, సంఘం కార్యవర్గసభ్యులుగా దయ్యాల నర్సింహ్మా, దయ్యాల కిషోర్, బైర సుధాకర్, యెగ్గ నవీన్, బైర రమేశ్, సలహాదారులుగా చింధం శ్రీశైలం, దయ్యాల గట్టయ్య, దయ్యాల గణపతి, దయ్యాల శంకర్, బీరయ్య, దయ్యాల నర్సింహ్మా, గంజయ్య, దయ్యాల అంజయ్య, దయ్యాల కుమార్, దయ్యాల భరత్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం పదవీకాలం 2025 జూన్ 1 నుంచి 2027 జూన్ 1 వరకు ఉంటుందని తెలిపారు. జూన్ 1న నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తారని సభ్యులు అందరూ పాల్గొనాలని కోరారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**5వ తేదీ నుండి 17వరకు మీ సేవా కేంద్రాల్లో స్వీకరణ.**

**ఇంటర్‌లో గణితం నుంచి బీటెక్ వరకు అర్హత**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మే 8 ప్రభాతవార్త :**

భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూ బారతి చట్టం 2025ను ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజు నాడు ప్రారంబించడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ పరిపాలనకు,

సర్వేమరియు ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహాయంగా, రాష్ట్రంలోని దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోందని, లైసెన్స్‌నుడు సర్వేయర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని మీ సేవా కేంద్రాల్లో రూ.100 చెల్లించి దరఖాస్తు, ప్రొసెక్షన్ పొందవచ్చన్నారు. మీ సేవా కేంద్రాల్లోనే ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని వెల్లడించారు.

ఇంటర్‌లో గణితంలో 60శాతం మార్కులు, ఐటీఐ డ్రాఫ్ట్ మెన్, డిప్లొమా, బిటెక్, లేదా సమానమైన అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైనా అభ్యర్థులకు జిల్లా ప్రదాన కేంద్రాల్లో తేదీ 26.05.2025 నుండి 26.07.2025 వరకు 50 పని దినాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని, ఇందుకు ఓసీ అభ్యర్థులు రూ.10వేలు, బీసీ అభ్యర్థులు రూ.5వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2500 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

# మానవతా దృక్ఫథంతో వ్యవహరించిన దివ్యాంగుడు

**రాజును సన్మానించిన..శామీర్‌పేట సిఐ**

**శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త**

చీర్యాల గ్రామంలో పిఎల్ స్విమ్మింగ్ క్లబ్‌లో ఈతకు వెళ్లిన గవ్వల మౌనిక మూడు తులాల బంగారు పుస్తెలతాడు స్విమ్మింగ్ పూల్‌లో పడిపోవటంతో దాన్ని దివ్యాంగుడు రాజు శామీర్‌పేట పోలీసులకు మానవతా దృక్పథంతో ఉండి అప్పగించారు. గురువారం శామీర్‌పేట మండలం లోని బొమ్మ రాసిపేట్ గ్రామానికి చెందిన రాచకొండ సన్నీ అనే వ్యక్తికి బంగారు పుస్తెలతాడు దొరకగా వెంటనే అతడు తండ్రి రాజుకు ఇవ్వటం జరిగింది. వెంటనే రాజు శామీర్‌పేట పోలీస్ స్టషన్‌కు వచ్చి బంగారు పుస్తెలతాడును పోలీస్ వారికి అప్పగించారు. పోలీస్ వారు వెంటనే మౌనిక కుటుంబసభ్యులకు సమా చారం అందించి ఆమె బంగారు పుస్తెలతాడును వారి కుటుంబ సభ్యులకు అందించినట్లు శామీర్‌పేట సిఐశ్రీనాథ్‌తెలిపారు. ఈ విషయంలో మావనవతా దృక్పథంతో వ్యవరించిన దివ్యాంగుడు రాజును ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్, పోలీసు సిబ్బంది సన్మానించి సత్కరించి అభినందించారు.




దివ్యాంగుడ రాజును సన్మానించిన శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ దృశ్యం

## ప్రతినెల ఉచిత కంటి ఆపరేషన్లు



**ఆమనగల్లు, మే 8, ప్రభాతవార్త:** ఆమనగల్ పట్టణానికి చెందిన శ్రీ సాయి ఆప్టికల్స్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి వారంలో దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లను నిర్వహిస్తుంది. అందులో భాగంగానే గురువారం శ్రీ సాయి ఆప్టికల్స్ లో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేయగా 100కు పైగా ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 68 మంది దృష్టిలోపంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి అవసరమైన కంటి ఆపరేషన్లకు సిఫారసు చేశారు. వీరికి ఉచితంగా హైదరాబాదులోని ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు శ్రీ సాయి ఆప్టికల్స్ యజమాని కొట్ర మల్లేష్ తెలిపారు. కాగా సమాజ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పేదలకు ప్రతినెల మొదటి వారంలో శ్రీ సాయి ఆప్టికల్స్ నందు ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించడం కాకుండా ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా కల్పించినట్లు మల్లేష్ పేర్కొన్నారు. ప్రతి నెల జరిగే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాకులు కుట్ర మల్లేష్ కోరారు. కాగా సమాజ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని పేదలకు ప్రతినెల మొదటి వారంలో శ్రీ సాయి ఆప్టికల్స్ ఆమనగల్లు యందు ఉచిత కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించడంకాకుండా ఉచితప్రయాణం, భోజన సౌకర్యం కూడా కల్పించినట్లు మల్లేష్ పేర్కొన్నారు. ప్రతి నెల జరిగే ఉచిత కంటి ఆరోగ్య శిబిరాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాకులు కొట్ర మల్లేష్ కోరారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణురాలు కొట్ర శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

## సహాయ సంచాలకులుగా నిశాంత్ కుమార్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే8** : ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులుగా (ఏడీఏ) అదనపుబాధ్యతలు స్వీకరిచారు. వ్యవసాయశాఖలో మంచి అనుభవం కలిగిన అధికారిగా నిశాంత్ కుమార్‌కు గుర్తింపు ఉంది. ఈ స్థానంలో రెగ్యులర్‌గా మరోఅధికారి వచ్చేవరకు పూర్తి బాధ్యతలను ఆయన సమీక్షిస్తారు. ఈ సందర్భంగా నిశాంత్‌కుమార్‌కు తోటి ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం




**ఆమనగల్లు, మే 8, ప్రభాతవార్త:** మై విలేజ్ మాడల్ విలేజ్ ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. 86మంది ఆరోగ్యవంతమైన యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతల బాలరాజు గౌడ్ స్మారకార్థం శృతిలయ కల్చరల్ అకాడమీ, సాయిరాం మెడికల్ హాల్ అండ్ ఆప్టికల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిసిబ్బంది రక్తదానశిబిరాన్ని పర్య వేక్షించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరాన్నిప్రముఖసంఘసేవకులు పాపిశెట్టి రాము, మైవిలేజ్‌మోడల్ విలేజ్‌ఫౌండేషన్‌అధ్యక్షులు చింతలనితిన్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శృతిలయ కల్చరల్ అకాడమీ చిత్తరంజన్‌దాస్, ప్రధానోపాధ్యాయులుశంకర్,జనరల్‌సెక్రెటరీ విజయ్‌కుమార్,సభ్యులు శ్రీను, భాస్కర్, లక్ష్మీపతి ,మహమ్మద్,అభినవ్‌రెడ్డి,జంగయ్య,కవిత,శ్రీశైలం,కృష్ణ,ఉదయ్, నర్సింగ్‌ఆఫీసర్‌రామాంజనేయులు,హరికృష్ణ,పీకేగౌడ్‌ఫరీద్,వడ్డేమోని శివకుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఆమనగల్లుమే8 ప్రభాతవార్త:** వేసవి సెలవులను పురస్కరించుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము అన్నారు. ప్రత్యేక శిక్షణ శిబిరాలతోచిన్నారులలో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోవిద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయనసందర్శించారు. సెలవులలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగినదని కొనియాడారు. ఆత్మ రక్షణకు కరాటే, ఆత్మవిశ్వాసానికి నృత్యం చక్కటి గుర్తింపు లభిస్తుందన్నారు. వేసవి శిక్షణ శిబిరానికి విద్యార్థులనుండి మంచిస్పందన రావడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పి కిషన్ తదితరులు ఉన్నారు.

## వరిధాన్యంలో తాలు నివారించాలి: డిఎం

**ఘట్‌కేసర్, మే 8, ప్రభాతవార్త:** వరిధాన్యంలో తాలునివారణకు రైతులు తిరిగి యంత్రంతో శుభ్రం చేయించాలని మేడ్చల్‌జిల్లా పౌర సరఫరా సంస్థమేనేజర్ సుగుణ బాయి సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫరాల సంస్థ డిఎం పరిశీలి ంచారు. వరిధాన్యంలో తాలు ఎక్కువగావస్తుండటంతో తగ్గించేందుకు మరోసారి శుభ్రం చేయాలని ఆమె పేర్కొన్నారు. తాలు ఎక్కువగా వస్తే మిల్లర్లు అభ్యంతరం చెబుతున్నారని యంత్రాలతో తిరిగి శుభ్రం చేయడం ద్వారాతాలు శాతాన్ని తగ్గించవచ్చని తెలిపారు. తాలుతగ్గించేందుకు యంత్రాలతో తుర్పాల పట్టడం, ఎండకుఎండబోయడం జరుగు తుందని ధాన్యం సేకరణలోజాప్యం చేస్తుండటంతో వర్షాలకు ధాన్యం తడిసి తమకు నష్టం జరుగుతుందని రైతులు వాపోయారు. ఘట్‌కేసర్ మండల వ్యవసాయాధికారి ఎం.ఎ. బాసిత్,ఏఈఓరాజ్‌కుమార్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

## జిల్లా స్థాయి సెమినార్‌ను జయప్రదం చేయండి

**షాద్‌నగర్ రూరల్, మే 8, (ప్రభాతవార్త)** : సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేవేళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 10వ తేదిన జిల్లా స్థాయి సెమినార్‌ను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సెమినార్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడ లేని కువ వ్యవస్థ మన భారతదేశంలలో ఉందని, వృత్తులను బట్టి కులాలు పుట్టయని పురణాలు చెపుతున్నాయి కానీ ప్రస్తుత కాలంలో కులాలకు అతీతంగా వృత్తులు చేపడుతున్న కులవ్యవస్థ పోలేదని అన్నారు. కులతత్వం, మతతత్వం రాజకీయాలను శాసిస్తున్నాయని, కులం మతం లేనిది రాజకీయం చేసే పరిస్థితి లేకుండ పోయిందని ఇలాంటి తరుణంలో కుల వివేక్షత అంటరానితనం గ్రామాలలో పట్టిపీడిస్తున్న పరిస్థితి ఉందన్నారు. నేటి సమయంలో ఈ సెమీనార్‌ను నిర్వహించడం జరుగుతుందని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న పుష్పనగేష్

## శ్రీనివాస్‌నగర్‌లో విద్యుత్ సమస్య పరిష్కారం

**-కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్**

**రామచంద్రాపురం, మే 8, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని 9వ బ్లాక్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యలను గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పరిష్కరించారు. ఇటీవల నిర్వహించిన బస్తీదర్శన్‌లో కాలనీవాసులు విద్యుత్ సమస్యలను తెలపగా కార్పొరేటర్ జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రూ.5 లక్షల రూపాయలను మంజూరు చేయించి విద్యుత్ లైన్‌తోపాటు చర్చి ముందర ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. కాలనీలో విద్యుత్ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్‌ను శాలువాతో సత్కరించి మిఠాయిలతో నోటిని తీపి చేశారు. కార్యక్రమంలో శామ్యూల్, వినయ్‌కుమార్, నరసింహగౌడ్, హబీబ్, పీటర్, కావలి నాగేష్, శ్యామ్, సుంకుస్వామి, మల్లేష్, భాగ్యరావు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలూ ముఖ్యం : తహసీల్దార్



క్రీడాకారులతో తహసీల్దార్ పరమేశం

**గుమ్మడిదల, మే 8 (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలో ఆరు రోజుల నుంచి జరుగుతున్న వాలీబాల్ వేసవి కాలం క్రీడా కోచింగ్ క్యాంపును బుధవారం తహసిల్దార్ పరమేశం క్రీడామైదానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలూ చాలా ముఖ్యం అని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల శారీరికంగా మానసికంగా మంచి ఉత్సాహం క్రమశిక్షణ దేహదారుడ్యాని పెంచుకోవడానికి దోహదపడతాయని చెప్పారు. అనంతరం క్రీడాకారులతో వాలీబాల్ కొద్దిసేపు ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్‌గౌడ్, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, వాలీబాల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ జానీ, తుడుం శ్రీనివాస్ సమ్మర్ క్యాంప్ కోచ్‌లు మచ్చేందర్‌రెడ్డి, నరసింగరావు, ఖాజా, రాజు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



సదస్సులో ఆర్‌డిఓ రవీందర్‌రెడ్డి

**కొండాపూర్, మే 8, ప్రభాతవార్త:** భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తేర్పోల్, మాచపలి సందర్శించి, రెవెన్యూ సదస్సులను పరిశీలించి ఆయన మాట్లాడారు. దరఖాస్తుదారులు భూ సమస్యలకు సంబంధించిన సరైన పత్రాలు జతపరిచి, అధికారులు అడిగిన వాటికీ జవాబుదారీతనంగా ఉంటే సులువుగా సమస్య పరిష్కారమవుతుందన్నారు. సదస్సులో తహసీల్దార్ అశోక్, ఉప తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీవో శ్రీనివాస్, అర్‌ఐలు రాజు, రాంచందర్, సర్వేయర్లు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం : ఆర్డీఓ



మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్

**నర్సాపూర్, మే 8 ప్రభాతవార్త:** సంగారెడ్డి రీచ్ కెనాల్ 2లో భూములు కోల్పోతున్న లింగాపూర్ రైతులకు న్యాయం చేస్తామని ఆర్డీవో మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్‌లోని రైతువేదికలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి రీచ్ కెనాల్ 2 లో భూములు కోల్పోతున్న లింగాపూర్ గ్రామ రైతులతో భూ సేకరణ అవార్డు విచారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్‌రెడ్డి లింగాపూర్ రైతులతో మాట్లాడుతూ మీ గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి అభ్యంతరాలున్నా తెలియజేయాలన్నారు. అంతేగాక ఎలాంటి తప్పులున్నా సరిచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా లింగాపూర్ రైతులు మాట్లాడుతూ భూముల ధరలు అధికంగా ఉన్నందున భూములు కోల్పోతున్న తమకు మార్కెట్ ధరను బట్టి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అభ్యంతరాలను ధరల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని ఆర్డీవో మహిపాల్‌రెడ్డి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో రైతులు తమ అభ్యంతరాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తోపాటు తహసిల్దార్ శ్రీనివాస్, ఇరిగేషన్ శాఖ డి బుచ్చిబాబు, ఆర్‌ఐలు ఫైజల్, సిద్ధిరాంరెడ్డి, లింగాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ పేదలకు ఎంతో మేలు

**ఎమ్మెల్యే సునీతారెడ్డి**

**నర్సాపూర్, మే 8 ప్రభాతవార్త :** సిఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు కలుగుతుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథ రావు కాలనీకి చెందిన శాంతకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 18,500 చెక్కును ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సి ఎం ఆర్ ఎఫ్ నిరుపేదలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. అత్యవసర చికిత్స కోసం ఈ సీఎంఆర్‌ఎఫ్ నిధి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ మేరకు బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, శివకుమార్, రమేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

# 11 నుంచి భూలక్ష్మి జాతర మహోత్సవాలు

**నారాయణఖేడ్, మే 8 ప్రభాతవార్త :**

మండలపరిధిలోని తుర్కపల్లి గ్రామంలో వెలసిన భూలక్ష్మిదేవి మహాశివుని జాతర ఉత్సవాలు ఆదివారం నుంచి అంగరంగ వైభోగంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు భూ లక్ష్మిదేవి శివుని పూజ, నైవేద్యా సమర్పణ, కార్యక్రమం 12 గంటల వరకు నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు బండ్ల ఊరేగింపు, రాత్రి 9 గంటలకు బోనాల ఊరేగింపు నిర్వహిస్తారు. అనంతరం భజన, కీర్తనలు ఉంటాయి. 2వ రోజు ఉదయం సోమవారం పాచిబండ్ల ప్రదర్శన తర్వాత నిండు జాతర సాయంత్రం 4, గంటలకు కుస్తీపోటీలు నిర్వహించనున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం చుట్టుపక్కల గ్రామాలతో పాటు కామారెడ్డి జిల్లా పిట్లం మండలం ధర్మారం గ్రామం నుండి 20 ఎడ్లబండ్ల, మనూరు మండలం ఎలుగొయి నుంచి 50 ఎడ్లబండ్లు, ఇంకా చుట్టుపక్కల గ్రామాలు తండాల నుండి 150 వరకు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లు ఈ జాతర ప్రదర్శనలో పాల్గొనడం జరుగుతోందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మనూర్ మండలం ఎల్గోయి గ్రామం నుండి దేవత రూపంతో నారాయణఖేడ్ మండల్ తుర్కపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి వారి ఇంటికి రాగా వారు గ్రామస్తుల సహకారంతో ఇక్కడే ఆలయాన్ని నిర్మించి జాతర జరపడం ఆనవాయితీగా మారిందన్నారు. దాదాపు 100 సంవత్సరాల క్రితం స్వయంభువు అమ్మవారుగా వచ్చి తుర్కపల్లిలో వెలిసినట్లు పూర్వీకులు అంటుంటారు. ప్రస్తుతం పక్కనే శివుని గుడినీ సంగారెడ్డి జిల్లా రిటైర్డ్ సూపర్డెంట్ డాక్టర్ బోయిన విట్టల్ తన సొంత డబ్బులతో తన తల్లి గారైన కీర్తిశేషులు బోయిని లాలమ్మ గారి ఆశీస్సులతో నిర్మించారు. ఈ గుడి లక్ష్మీ మందిర్ పక్కనే నిర్మించారు. ఇక్కడే రెండు దేవతలు కొలువు తీరడంతో గత పది సంవత్సరాల నుండి జాతర ఇంకా పెద్ద ఎత్తున కొనసాగుతోందని గ్రామస్తులు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు



ముస్తాబైన భూలక్ష్మిదేవి ఆలయం

# ఆపరేషన్ సిందూర్‌పైనే సర్వత్రా ఆసక్తి

## టివి చానళ్లకు అతుక్కుపోతున్న ప్రజలు

**మహేశ్వరం, మే 8, ప్రభాతవార్త:**

నలుగురు కూడితే చాలు, నలుగురు కలిస్తే చాలు ఉద్రిక్తతతో కూడిన మాటలు. పాకిస్థాన్, భారత్ మధ్య ఏమి జరగబోతుందనే విషయంపై మాట్లాడుకోవడ ం, పెళ్లిళ్లలో, పేరంటాల్లో, ఇతర శుభ కార్యాల్లో ఇవే చర్చలు. యుద్ధంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న భయందోళనలు కొనసాగుతున్నప్పటికీ కేంద్ర, రా ష్ట్రప్రభుత్వాలు మాత్రం ప్రజలు ఎవ్వరూ భయపడవలసిన పనిలేదనే భరోసాను మాత్రం కల్పిస్తున్నారు. ఇందులోభాగంగానే బుధవారం దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లో ప్రజలకు అవగాహన కలిపిస్తూ రాష్ట్ర రాజధాని నగరంలోని పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈకార్యక్రమంతో ప్రజల్లో ఒక అవగాహన వచ్చింది. యుద్ధ వాతావరణ పరిస్థితులే నెలకొంటే అకస్మాత్తుగా దాదులుజరిగితే స్థానికంగా నివసించే ప్రజలు ఎలాంటిజాగ్రతలు తీసుకోవాలనే దానిపై శిక్షణలు ఇచ్చారు. దేశ భద్రతా దళాలు పహల్గామ్ ఉగ్రవాదులస్థావరాలపై రాత్రికి రాత్రే దాదులు నిర్వహించి అనేకమంది తీవ్రవాదులను హతమార్చడంతో దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు సంబరాలు నిర్వహించుకుంటున్నారు. పహల్గామ్‌లో ఉగ్రమూకలు చేసిన చర్యలను దేశ వ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీలు తీవ్రంగా ఖండించినప్పటికీ వరసగా దేశంలో జరుగుతున్న ఉగ్ర దాడుల చర్యలను తిప్పికొట్టడంలో మనదేశ భద్రతా దళాలు ఎప్పటికప్పుడు ముందుకు సాగుతున్నప్పటికీ మనదేశంలో అక్కడక్కడ జరుగుతున్న ఉగ్ర దాడులను ఎదుర్కోవడానికి భారతదేశం ముందుండటంతో ప్రజలుగర్వపడుతున్నారు. మునుముందు దేశవ్యాప్తంగా యుద్ధవాతావరణం మరింత తీవ్రంగా మారనుందా, లేక కొద్దిరోజుల్లో ముగుస్తుందా అనే విషయంపై కూడా ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. దేశంలో యుద్ధం మరింత తీవ్రంగా మారితే దేశంలోని ఏరాష్ట్రాల్లో దాడులు జరిగే ప్రమాదం ఉందనే దానిపై కూడా రక్షణ శాఖలో పనిచేసిన సీనియర్ అధికారులు మేధావులు నిపుణులు యుద్ధంలో కొనసాగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు విశ్లేషణలు చేస్తూ ప్రజలకు సమాచారం అందిస్తున్నారు. కొన్ని టివి చానళ్ల తాజా సమాచారం అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. దేశంలోని అన్ని ముఖ్యపట్టణాలు రాష్ట్రాల ప్రధాననగరాలపై దాడులు జరిగే ప్రమాదముందని ఈనగరాలపై గట్టినిఘా ఏర్పాటుచేయాలని కేంద్ర రక్షణశాఖ కూడా రాష్ట్రప్రభుత్వాలకు అదేశాలుజారీ చేయడంతో రాష్ట్రప్రభుత్వాలు కూడా ముందు జాగ్రత చర్యలు చేపడుతున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని దేశ రక్షణ శాఖకు చెందిన డిఆర్‌డిఎల్, ఆర్‌సిఐ, ఎన్‌ఎఫ్‌సి, శ్రీహరికోటవంటి అంతరిక్ష తదితరవిభాగాలకు చెందిన పరిశోధన సంస్థల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటుచేయాలని రాష్ట్రముఖ్యమంత్రులు కూడా ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే. రెండుదేశాల మధ్య యుద్ధం ఎటువైపు దారితీస్తుందో అని ఉత్కంఠతగా దేశంలోని ప్రజలు అందరూ గమనిస్తున్నారు.



మాట్లాడుతున్న హనుమాన్ స్వామి శ్రీనివాస్‌ముదిరాజ్

## పాక్‌పై భారత ఆర్మీ విజయం సాధించాలని పూజలు

**చిన్నకోడూరు, మే 8, ప్రభాతవార్త :** భారత ఆర్మీకి ఎలాంటి ఆపద సంభవించొద్దని.. పాకిస్తాన్‌పై విజయం సాధించాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గురువారం చిన్నకోడూరు శేరిపల్లి హనుమాన్ దేవాలయం లో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గురుస్వామి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ తెలిపారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదేశాల మేరకు హనుమాన్ స్వాములతో కలిసి శేరిపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలి పారు. పహల్గాంలో అమాయక ప్రజలైన 26 మందిని పాకిస్తాన్ ఉగ్ర వాదులు పొట్టనపెట్టుకున్నారని దానికి ధీటుగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టి ఆర్మీ విజయం సాధించిందన్నారు. మునుముందు భారత ఆర్మీ ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని ఆర్మీకి ఆంజనేయ స్వామితో పాటు దేవుళ్లు అండగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు దయ్యాల పవన్, కనుగుల శ్రీనివాస్, మోహన్, నాగరాజు, రాకేష్, పంతులు చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి

**జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

**చేర్యాల, మే 8, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ తెలిపారు. గురువారం చుంచనకోట గ్రామంలో సిపిఐ 10వ మహాసభల సందర్భంగా గ్రామ చౌరస్తా వద్ద పార్టీ జెండాను సినియర్ నాయకుడు పొన్నబోయిన విఠలయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, వలబోజు నరసింహాచారి, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, గుంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జెండాను ఎగురవేస్తున్న సిపిఐ నాయకులు

## ప్రారంభమైన 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**-దొడ్డురకం, సన్నరకం ధాన్యం కొనుగోలు షురూ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 8, ప్రభాతవార్త:**

మేడ్చల్ జిల్లాలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం జరిగిందని మేడ్చల్ జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయటానికి పౌరసరఫరాల, వ్యవసాయశాఖ అధికారులు, సహకారశాఖ అధికా రులు రైతులకు ఏర్పాట్లుచేయాలన్నారు. గురు వారం వరకు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లాలో 212మంది రైతుల నుంచి 1161.880టన్నుల దొడ్డురకం ధాన్యం, 57మంది రైతుల నుంచి 247.200 టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయటం జరిగిందని వివరించారు. సన్నరకం వడ్ల కు క్వింటాలుకు అదనంగా 500రూపాయలు బోనస్‌గా ఇవ్వటం జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమచేయటం జరుగుతుందన్నారు. తేమ, తాలు, మట్టిబెడ్డలు లేని నాణ్యత ప్రమాణాలు కల్గిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈవిషయంలో రైతు లను జాగ్రత్త పర్చటానికి సంబంధిత ఎఇఒలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. రైతులకు కొను గోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించటానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించటం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకంయంత్రాలు, తార్పాట్లు, తేమ మీటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షా లతో వరిధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటానికి ఇన్‌చార్జిల ద్వారా రైతులకు సమా చారం అందించటం జరుగుతుందన్నారు. రైతుల నుంచి వరిధాన్యంను కొనుగోలు చేసిన వెంటనే వాటిని రైస్‌మిల్లులకు పంపించి రైతుల వారీగా ట్యాబ్‌లో ఎంట్రీచేయాలని ఇన్‌చార్జిలకు సూచిం చటం జరిగిందన్నారు. రైతులకు వెంటనే డబ్బులు చెల్లించటానికి రైస్‌మిల్లుల వారు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని, అలాచేస్తేనే వెంటనే రైతులకు డబ్బులు ఖాతాలో పడటానికి అవకాశం ఉంటుందని పౌర సరఫరా సంస్థ వారు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలి

**-విద్యుత్ ఎడి కార్యాలయంలో రైతుల వినతిపత్రం**

**శామీర్‌పేట, మే 8, ప్రభాతవార్త:**

బొమ్మరాసిపేట్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వ్యవసాయ పందిళ్ల (తోటలపై) ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌వైర్లను సరిచేయాలని బాబగూడ గ్రామ రైతులు పలువురు శామీర్‌పేట విద్యుత్ ఎడి కార్యాలయంలో సంబం ధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. గురువారం శామీర్‌పేట మండ లంలోని బొమ్మరాసిపేట్‌గ్రామంలో వ్యవసాయపొలాలు, తోటల పందిళ్లపై విద్యుత్ తీగెలు వ్రేలాడుతున్నట్లు ప్రమాదం పొంచి ఉన్నట్లు వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాబగూడ గ్రామ రైతులు కోరారు. బొమ్మరాసిపేట్ గ్రామపరిధిలో బాబ గూడ రైతుల వ్యవసాయపొలాలు, తోటలు ఉన్నందున ప్రమాదాలను నివారించటానికి సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు పలువురు కోరారు. అధికారులు క్షేత్రపర్యటన చేసి విచారణ జరిపి విద్యుత్ తీగెలను సరిచేయాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎడిని రైతులు కోరారు. దీనిలో బాబగూడ రైతులు పడమటి రుక్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, పి.లక్ష్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మి నారాయణలకు సంబంధించిన వ్యవసాయభూము లు, పందిళ్లు ఉన్నట్లు వారు తెలిపారు. విద్యుత్‌వైర్లు పందిళ్లపై వేలాడటం వల్ల విద్యుత్‌షాక్ ప్రమాదాలు జరుగుతున్నట్లు వెంటనే వైర్లను సరి చేయాలని వారు కోరారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

## ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు... నిధులు రాక తిష్టవేసిన సమస్యలు

**చిన్నశంకరంపేట, మే 8, ప్రభాతవార్త:**

గ్రామంలో పారిశుద్యం పడకేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా గ్రామాధికారులు పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. పంచాయతీలకు పాలక వర్గాలు లేక, ప్రభుత్వ నిధుల రాక గ్రామాలలో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. పంచాయతీల గడువు ఎప్పుడో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినప్పటికి సరైన పర్యవేక్షణ లేక పంచాయతీల పాలనపడకేసింది. చిన్నశంకరంపేట మండల పరిధి ఖాజాపూర్ గ్రామంలో పారిశుద్యం పడకేసింది. మురికి కాల్వలు చెత్తా చెదారంతో నిండి దుర్గందం వస్తుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీలో మురికికాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తుందని, దోమల బెడద ఎక్కువైందన్నారు. మురికి కాలువల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. గ్రామాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



బస్టాండ్ వద్ద మరికి కాల్వలలో పేరుకుపోయిన చెత్తాచెదారం. పక్కన కాలువ వెంట పిచ్చి మొక్కలు





రోనాల్డ్‌కు నివాళులర్పిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**రామాయంపేట, మే 8, ప్రభాతవార్త :**

రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ రోనాల్డ్ జన్మదినం పురస్కరించుకొని ఉచిత వైద్య మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపూర్ గ్రామంలో ఉన్న నిరుపేద ప్రజలందరికీ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ తరపున తాము అన్ని పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు జిల్లాల్లో అక్కడక్కడ శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించే వారమని ఇప్పుడైతే ప్రతి గ్రామంలో కూడా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి మాట్లాడుతూ రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మెగా వైద్య శిబిరాలతో పాటు, రక్త దాన శిబిరాలు, వివిధ రకాల వ్యాధులకు సంబంధించి క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు... ఆరోగ్య శిబిరాల చైర్మన్ దామోదర్ రావు మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో విరివిగా మెగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులను ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లాకోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, సభ్యులు వి.సతీష్ రావు, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మల్లారెడ్డి సూరారం డాక్టర్ లు రాఘవేందర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, మేఘన, రవి కిరణ్ లు రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

## ప్రభుత్వ చర్యలకు ప్రజల మద్దతు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 8, ప్రభాతవార్త :** ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల స్థావరాలపై భారతదేశం చేపట్టిన సైనిక చర్య దేశ పౌరులందరికీ గర్వంగా ఉందని, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర స్వాగతించారు. గురువారం ఆయన మాట్లా దుతూ భారత ప్రభుత్వం చేపట్టే ప్రతి సైనిక చర్యకు ప్రజల మద్దతు ఉంటుందన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : సిఐ





మాట్లాడుతున్న సిఐ శ్రీను

**చేర్యాల, మే 8, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ ఎల్.శ్రీను అన్నారు. గురువారం మండలపరిధిలోని వివిధ ప్రాంతాల్లో చేర్యాల పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. దీంతో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 35 మంది పట్టుబడటంతో వారికి పోలీస్‌స్టేషన్‌లో సిఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రత్యేక్షంగా, పరోక్షంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనాదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం ఇక నుండి మద్యం తాగి వాహ నాలు నడపమని వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మద్దూరు ఎస్ఐ షేక్‌మహబూబ్, చేర్యాల ప్రొబిషనర్ ఎస్ఐ సమత, సిబ్బంది ఉన్నారు.

## శ్రీకాళికాదేవి ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

**తాండూరు, మే 8 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీకాళికాదేవి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం దేవాలయ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా పి.బస్వరాజ్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, నాయకులు సంపత్‌కుమార్, ఉత్తంచంద్, సర్దార్‌ఖాన్, బిసిసంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నర్సాపూర్, మే 8 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన నర్సాపూర్ ప్రభుత్వఆసుపత్రిలో జరిగింది. ఎస్సై లింగం కథనం ప్రకారం...నర్సాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం రాత్రి 8 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని తెలిపారు. అక్కడే స్వీపర్‌గా పనిచేస్తున్న కన్నయ్య చూసి ఆర్టీసీ కంట్రోలర్ సాన సత్యనారాయణకు సమాచారమిచ్చాడని తెలిపారు. వెంటనే కంట్రోలర్ సాన సత్యనారాయణ 108 అంబులెన్స్ వాహనానికి ఫోన్ చేసి స్పృహతప్పి పడిఉన్న గుర్తుతెలియని వ్యక్తిని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించాడని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి 45 నుండి 50 సంవత్సరాలు ఉంటాడని, ఒంటిపై గ్రేకలర్ ప్యాంటు, బ్లూ వైట్ కలర్‌షర్ట్ ధరించి ఉన్నాడని చెప్పారు. మృతదేహాన్నిబట్టి చూస్తే హిందువుగా ఉన్నాడని తెలిపారు. ఆర్టీసీ కంట్రోలర్ సాన సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం తెలిపారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

**చౌటకూరు, మే 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గుర్తు తెలియని వృద్ధుడి(65-70) మృతదేహాన్ని బుధవారం కనుగొన్నట్లు ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామ శివారులోని నాయిని చెరువుకు వెళ్లే దారి పక్కన చెట్టుకింద ఎండ వేడిమిని తాళలేక ఉపశమనానికి నిద్రపోతూ మృతి చెంది ఉంటాడని భావిస్తున్నామన్నారు. మృతదేహాన్ని జోగిపేట ప్రాంతీయ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించామని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పుల్‌కల్ పోలీసు ఠాణా ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ వివరించారు.



గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం